## కాసాని గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న బీసీనేత కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా బీసీలమంతా కలిసి పనిచేద్దాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీలను పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీనేత కాసానికి అవకాశం ఇవ్వడం సంతోషకరం.పార్టీలకతీతంగా బీసీలందరూ ఏకం కావాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

*–సూద యాదయ్య, బీసీ నాయకుడు, హైతాబాద్, షాబాద్ మండలం*

## బీసీల కోసం పోరాడే నేత కాసాని..



96బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కే దక్కుతుంది. జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో పనిచేసిన అనుభవం కలిగిన ఆయనకు కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిపారు. బీసీలంతా అనుకుంటే కాసాని భారీ మెజార్టీతో గెలుపొందుతారు.

*–పి.కృష్ణ, కుమ్మరిగూడ, షాబాద్ మండలం*

## బీసీల బలం చూపిస్తాం..



చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల బలం చూపిస్తాం. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు టికెట్లు కేటాయించి సముచిత స్థానం కల్పించింది. జనాభాలో మెజార్టీగా ఉన్న బీసీలందరం ఏకమైతే రాజకీయాలను శాసించవచ్చు. ఎంపీ ఎన్నికల్లో ఐక్యతతో ముందుకెళ్లి బీసీ అభ్యర్థులను గెలిపించుకుందాం. బీసీలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని చూపాలి.

*–నరేందర్, బషీరాబాద్ మండల యువజన సంఘం అధ్యక్షులు*

## చక్కటి సందేశాన్నిద్దాం..



సమాజంలో సగం కంటే అధికంగా ఉన్నటువంటి బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది. బీసీలు ఐక్యంగా ఉండరనే కొందరు నాయకుల వ్యాఖ్యలు సత్యదూరమని నిరూపించేందుకు ఈసారి పార్లమెంటు ఎన్నికలు ఓ చక్కటి అవకాశం. బీసీల సత్తాను చాటడం కోసం ఈ ఎన్నికలను ఒక అవకాశంగా ఉపయోగించుకొని కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకోవడం ద్వారా ఓ చక్కటి సందేశాన్ని ఇద్దాం.

*– బి.వెంకటయ్య, చిగురాల్‌పల్లి, పరిగి మండలం*



## బీసీలంతా ఏకతాటిపైకి రావాలి..



బీసీలందరం ఏకతాటిపైకి వచ్చి చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి పోటిచేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం. అప్పుడే బీసీల ఐక్యత సమాజానికి చాటిన వాళ్లమవుతాం. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

*–అనిల్, బషీరాబాద్*

## బీసీల సత్తా చూపుదాం..



రాజకీయ పార్టీలు ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. ఈ సారి చేవెళ్ల నుంచి బరిలో నిలిచిన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. బడుగుబలహీన వర్గాలను చులకనగా చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి. బీసీలు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుంది. రాష్ట్రంలో బీసీలను ఏక తాటిపైకి తీసుకొచ్చేందుకు కాసాని జ్ఞానేశ్వర్ ఎంతో కృషి చేశారు. ఆయనను గెలిపించుకొని బీసీలా సత్తా ఎంటో చూపిద్దాం.

*–ఆర్.సుభాశ్, వికారాబాద్*

## కాసానిని గెలిపించి తీరుతాం..



ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నుంచి బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించితీరుతాం. ఏండ్ల కాలం నుంచి బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా వాడుకుంటున్న కొంతమందికి కాసాని గెలుపు గుణపాఠం కావాలి. కొందరు బీసీ నేత జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇస్తే ఓర్వలేకపోతున్నారు. కాసానికి అత్యధిక మెజార్టీ అందించి బీసీల ఐక్యతను చాటుతాం. పార్లమెంట్‌లో బీసీల అభివృద్ధి కోసం పోరాడే అవకాశాన్ని కాసానికి ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో చుక్కలు చూపిస్తాం.

*–హరినాథ్, సిద్ధాంతి*

# కాసానిని గెలిపించి..

# కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతాం..

**బీసీల బలమేంటో చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో చూపిస్తామంటున్న బీసీ నేతలు**

పార్టీలను పక్కకు పెట్టి బీసీ బిడ్డను ఎంపీగా గెలిపించుకుందామని పలు బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి. కాసాని గెలుపు.. చేవెళ్ల అభివృద్ధికి మలుపు అని నేతలు పేర్కొంటున్నారు. పార్లమెంటులో బీసీల గొంతు వినిపించే నేత ఉండాలని.. కాసాని గెలుపు కోసం బీసీలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిస్తున్నారు. బీసీల ఐక్యతకోసం కాసాని జీవితాంతం పోరాటం చేస్తూ వస్తున్నారని.. అటువంటి వ్యక్తికి మద్దతుగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. బీసీలను చిన్నచూపు చూస్తున్న రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల్లోనూ తగిన బుద్ధి చెప్పాలని నేతలు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా రాజకీయంగా బీసీలను దెబ్బతీయాలనుకుంటున్న కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందంటున్నారు. ఈ ఎన్నికల్లో బీసీలు సంఘటితం కాకపోతే.. మున్ముందు మరింతమంది నాయకులు కాంగ్రెస్ నేత మోహన్‌రెడ్డి లాగే అహంకారపూరితంగా మాట్లాడతారని బీసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. బీసీల బలమేంటో చూపించి కులహంకార నేతల నోళ్లు మూతబడేలా చేద్దామని పిలుపునిస్తున్నారు.

–రంగారెడ్డి, ఏప్రిల్ 17(నమస్తే తెలంగాణ)

## బీసీ అభ్యర్థికే బీసీల ఓట్లు



ప్రతిసారి ఎన్నికలలో ఇతర వర్గాల వారికి ఓట్లు వేసిన బీసీలు ఈసారి బీసీ అభ్యర్థికి ఓటు వేసుకునే చక్కటి అవకాశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కల్పించారు. బడుగు వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్‌ను పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారు. అవకాశం వచ్చినపుడే సత్తా చాటడం ద్వారా రాజ్యాధికార సాధనలో బీసీలు మరింత ముందడుగు వేయాలి.

*–ఆనెం నర్సింహులు, మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, పరిగి*

## మా ఓట్లు మేమే వేసుకుంటాం..



కాంగ్రెస్, బీజేపీలు అగ్రవర్ణాలకు చేవేళ్ల ఎంపీ టికెట్ ఇచ్చారు. బలహీన వర్గాల అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని ఆ పార్టీలకు బుద్ధి చెబుతాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదు. బీసీలంటే పక్షపాతం ఎందుకు. బీసీ కులాలను ఏక తాటిపై తీసుకొస్తాం. మా ఓట్లు మేము వేసుకొని బీసీల బలం చాటిచెబుతాం.

*–గణేశ్, గుర్రంగూడ వడ్డెర సంఘం నాయకుడు*

## అహంకారానికి.. బీసీలకు మధ్య పోటీ ఇది..



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపిస్తాం. కాంగ్రెస్ నేతలు బీసీలపై చేసిన అహంకార పూరిత మాటలు సరికాదు. అగ్ర కులాల అహంకారానికి.. బీసీలకు మధ్య జరుగుతున్న పోటీ ఇది. కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మి మరోసారి మోసపోకుండా కలిసికట్టుగా కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటేద్దాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను చిన్న చూపు చూస్తూ.. ఈ సారి బీసీ అభ్యర్థిని గెలిపించుకొని బీసీలను కించపరిచే వారికి గుణపాఠం చెబుతాం.

*–కిశోర్, వికారాబాద్*

## బీసీ బిడ్డను పార్లమెంటుకు పంపుతాం..



బీసీ బిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తాం. బీసీలందరి మద్దతు ఆయనకే. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి బీసీలకు అవకాశం రాలేదు. ప్రస్తుతం బీఆర్ఎస్ తరపున జ్ఞానేశ్వర్‌కు వచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అత్యధిక మెజార్టీని అందిస్తాం. 50 శాతానికి పైగా ఉన్న బీసీలందరం.. మా వర్గానికి చెందిన అభ్యర్థికి ఓట్లు వేసుకొని ఐక్యతను చాటుతాం.

*–కొంకరి రాజు, శంషాబాద్*

## గుణపాఠం చెబుతాం..



పదవి, వ్యాపారాల కోసం నమ్మిన ప్రజలను, కన్నతల్లి లాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన రంజిత్‌రెడ్డి డిపాజిట్ గల్లంతు చేస్తాం. బీసీ వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని వెన్నుపోటుదారులకు గుణపాఠం చెబుతాం. ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తూ భారీ మెజార్టీతో గెలిపిద్దాం.

*–గుర్ల తిరుమలేష్, శేరిలింగంపల్లి*

## బీసీ నేతను గెలిపించుకుందాం



ఎన్నో ఏండ్లుగా బీసీల పక్షాన నిలబడి, వారి బాగోగుల కోసం కొట్లాడుతున్న కాసాని జ్ఞానేశ్వరన్నను గెలిపించుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు ఒక్కటవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో నిలిచి మోసం చేసిన వాళ్ల డిపాజిట్లు గల్లంతు చేస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ గెలుపునకు అందరం ఏకతాటిపై నిలుద్దాం.

*–కంది జ్ఞానేశ్వర్, చందానగర్*

## కాంగ్రెస్‌కు బీసీలంటే చులకన..



కాంగ్రెస్ నేతలు బీసీలను చులకనగా చూస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీల దమ్మేంటో చూపిస్తాం. మోహన్‌రెడ్డి లాంటి కొంతమంది అగ్ర కుల కాంగ్రెస్ నేతలు బీసీలపై నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. బీసీ కులాలను ఏకం చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపిస్తాం.

*–జె.సాయికిరణ్, నాయీబ్రాహ్మణ సంఘం నేత*



సుచిత్రలో అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ సిబ్బంది

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం సుచిత్రలో పలు వ్యాపార, వాణిజ్య సంస్థల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు జరిగిన సమయంలో ప్రథమ కర్తవ్యాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి వి.సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాటి నుంచి రక్షణ పొందడంతోపాటు ఉండాల్సిన ఫైర్ సేఫ్టీ పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా వ్యాపార సంస్థల నిర్వాహకులు, సిబ్బంది, జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

మియాపూర్, ఏప్రిల్ 17: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయనగర్‌కాలనీలో అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో...



కొండాపూర్, ఏప్రిల్ 17 : ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి, గచ్చిబౌలి శాఖ ఆధ్వర్యంలో ఔటర్ రింగ్ రోడ్డుపై చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ బీసీ రామన్న, పీ రామారావు, దయాసాగర్, బీ లక్ష్మీనారాయణ, కనుంగో, రాహులు సాగర్, దీప్తి, ఉషారాణి, అరుణ, రామోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో బుధవారం రాధా మోహన్ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం 'రామాయణం' నృత్య రూపకాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. రామాయణ ఘట్టంలోని అన్ని పర్వాలను ఆకట్టుకునే రీతిలో కళాకారుల ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

*– కొండాపూర్, ఏప్రిల్ 17*

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం



కాలనీలు, బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీకాలనీ 9వ ఫేజ్‌లో హోలిస్టిక్ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో స్థానిక నేతలు వెంకట్‌రెడ్డి, వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

*–కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 17*

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mr.A.Santosh Kumar**, this notice is hereby given to the general public that my client is the owner of Residential Flat No.24 (Door No.B-005/F-24, PTIN 1150700448) in Second Floor, Block No.5 with a built up area of 750 Sq.Fts, along with Undivided Share of Land of 42 Sq.Yds, in Sy.No.73 and 75 situated at Rama Raja Nagar of Jeedimetla Village and Quthbullapur Mandal and GHMC Circle, Medchal-Malkajgiri District admeasuring having purchased the same vide Registered Sale Deed bearing document No. 2300 of 2019 dated 31-01-2019 from Mr.Santosh Nair and Shabnam Biju who are the children of Late. Mr.G.Gopala Krishnan Nair, who was the original owner of the above property having purchased the same vide Registered Sale Deed bearing document No.9394 of 2005 dated 13.07.2005 and Late. Mr. G.Gopala Krishnan Nair has expired intestate on 25-11-2013, leaving behind his children namely son Mr.Santosh Nair and daughter Mrs.Shabnam Biju as his legal heirs.

Further, my client intends to avail a loan on the above property and hence if any person/s or institution is having any valid objections, interest, right, claims or title over the property mentioned herein above, they may contact the undersigned with all the relevant supporting documents within a period of 10 days from the date of this notice; failing which my client, **Mr. A.Santosh Kumar,** will proceed with the loan and objections if any; received thereafter, will not be considered.

**Sd/- K.Ramratan Reddy, Advocate,**
#A 13, Ground Floor, Vikrampuri Colony, Secunderabad-500009. Cell: 9390399911, Email:k3r.advocate@gmail.com

**PUBLIC NOTICE**

This is to inform all the general public that SMT. K. SARASWATHI, W/o. K. MUTYAM REDDY, aged about 62 years,R/o.Saidabad Hyderabad -500059. (Herein after called the "VENDOR") approached my Clients I) Mrs. SANKAPALLY SINDHU REDDY D/o. VENKAT PAPI REDDY SANKAPALLY, aged about 33 Years, R/o. Kukatpally-500072, II). Mr. RACHAKONDA SHANKER S/o. R. NARAYANA, aged about 63 years, R/o. Tirumalagiri, Hyderabad-500015. III) Mr. VELAGAPUDI BHANU PRAKASH, S/o. VELAGAPUDI SATISH, aged about 25 Years, R/o.Ameenpur, Sangareddy-502032.

**SCHEDULE OF PROPERTY**

All that the open Plot No.250, in Survey No. 104/1(P), admeasuring area 300 Sq.yds or 250.8 Sq. mtrs,situated at Kondapur Village, Serilingampally Mandal & Municipality, Ranga Reddy District,Telangana State,as bounded by: NORTH: PLOT No.249, SOUTH:PLOT No. 251, EAST:60' WIDE ROAD, WEST: PLOT No. 239. Thereby my Client caution the general public that if anybody having any objection, claim, interest over the above said property they may approach undersigned with all relevant papers within 7 days from the date of this publication after that objection will not be entertained.

**Sd/- CH. SRINIVAS, Advocate**
H.No. 11-24, Beeramguda, Ameenpur (P), Patancheru(M), Medak Dist. Pin-502032, TS. Cell: 9912340012, 6303366114

**ప్రకటన**
**ఫారం నం. URC-2**

చాప్టర్ XXI లోని భాగం I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తున్న ప్రకటన [కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1)కి అనుగుణంగా]

**1.** కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా, భాగస్వామ్య సంస్థ అయిన **M/s. MEAGAN INFRA** షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా, కంపెనీల చట్టం 2013లోని చాప్టర్ XXI లోని భాగం I క్రింద రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా హైదరాబాద్ వద్ద రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయబడిందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

**2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు:**
కాంట్రాక్టర్లు, బిల్డర్లు, టౌన్ ప్లానర్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్, ఎస్టేట్ డెవలపర్స్ వ్యాపారం మరియు ఆస్తుల ప్రమోషన్, విక్రయం, కొనుగోలు వ్యాపారం మరియు నివాస ఫ్లాట్లు, ఇంటీరియర్ వర్క్స్, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం మరియు కాలానుగతంగా భాగస్తులు నిర్ణయించిన ఏదేని ఇతర వ్యాపారం చేపట్టడం.
ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని విల్లా నం.182, ది నైబర్‌హుడ్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500014 కార్యాలయం వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

**3.** ఈ దరఖాస్తుకు అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరేని వ్యక్తి తన అభ్యంతరమును వ్రాతపూర్వకముగా The Registrar of Companies, SF-302, GSI Post, Corporate Bhavan Rd., Bandlaguda, Hyderabad, Telangana- 500068 వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై-ఒక్క రోజుల లోగా తెలియజేయవలసిందిగా మరియు ఒక కాపీని నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి కూడా పంపవలెనని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

దరఖాస్తుదారు(ల) పేరు:
**1. శ్రీ ఎస్. శివ కృష్ణ, 2. శ్రీ ఇ. ప్రదీప్, 3. శ్రీ ఎ. మనోజ్ కుమార్, 4. శ్రీ ఎ. వర ప్రసాద్**
తేది:18 ఏప్రిల్, 2024



ఓల్డ్‌బోయిన్‌పల్లిలో సీతారాముల పెండ్లి తంతులో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్ తదితరులు



మాదాపూర్ డివిజన్‌లోని మదీనాగూడ విలేజ్‌కు చెందిన దేవాలయంలో శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేసి స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



సీతారాముల పల్లకి సేవలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

# కల్యాణం..కమనీయం


**కన్నులపండువగా శ్రీసీతారాముల కల్యాణం**

**పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు**

శేరిలింగంపల్లి/కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్‌జోన్ బృందం, ఏప్రిల్ 17: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వాడవాడలా సీతారాముల కల్యాణం తంతు కన్నులపండువగా నిర్వహించారు. ఆలయాలు, అపార్టుమెంటులు, గేటెడ్ కమ్యూనిటీల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణాలు జరిపించగా.. భక్తులు అధిక సంఖ్యలో వేడుకలకు తరలివచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్లు పలు ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు మండపాల్లో అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఓల్డబోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పలు హనుమాన్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు




చందానగర్ డివిజన్‌లోని దీప్తీశ్రీనగర్, శంకర్‌నగర్, సాయి కీర్తి అపార్ట్‌మెంట్స్, విశ్వేశ్వర కాలనీకి చెందిన దేవాలయంలో సీతారాముల వారి కల్యాణంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కల్యాణ వేడుకలో పాల్గొన్న హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు




సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు వాకలపూడీ రంగరాయప్రసాద్ తదితరులు




జగద్గిరిగుట్టలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్ తదితరులు



సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు వస్తున్న నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులు



మియాపూర్ డివిజన్‌లో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్



ఓల్డ్‌బోయిన్‌పల్లిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్




కేపీహెచ్‌బీ కాలనీలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు



కల్యాణంలో పాల్గొన్న వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

## తల్లిదండ్రుల వద్దకు అదృశ్యమైన బాలిక

మాదాపూర్, ఏప్రిల్ 17: బాలికను ఇంట్లో పడుకోబెట్టి తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి బాలిక కనిపించలేదు. దీంతో తల్లిదండ్రులు బోరబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎన్‌వీ.రమణ తెలిపిన ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన జ్యోతి కుటుంబసభ్యులతో కలిసి బతుకుదెరువు కోసం బోరబండకు వచ్చారు. ఈనెల 17వ తేదీన ఉదయం జ్యోతి బాలిక(4)ను ఇంట్లో పడుకోబెట్టి భర్తతో కలిసి కూలీకి వెళ్లింది. 12 గంటలకు కూలీ పని ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చారు. దీంతో బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు బోరబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక నిద్రలోంచి లేచి తల్లిదండ్రులు కనిపించకపోవడంతో ఏం చేయాలో తోచక నడుచుకుంటూ మాదాపూర్‌లోని జూబ్లీ రిడ్జ్ హోటల్ వైపునకు వచ్చింది. క్యాబ్ డ్రైవర్ సంజయ్ పోలీసులకు సమాచారం అందించడంతో అప్రమత్తమైన ఎస్సై రమణ సిబ్బందితో కలిసి బాలికను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.



బాలికను తండ్రికి అప్పగించిన పోలీసులు